ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, జూన్ 11, 2013

13 వ శా. స. XII – II సమావేశం, వాల్యూం -- III నంబరు -- 2

శక సంవత్సరం – 1935, జ్యేష్ఠం – 21

**TUESDAY, THE 11th JUNE, 2013**

**13 L.A. XII - II SESSION, VOL— III No. - 2**

**21 - Jyeshtha, 1935 - S.E.**

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం<br>శ్రీమతి టి. సత్యవేద కుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి పి. శివదీక్ష |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు**

**అధికార నివేదిక**

**( 13వ శాసన సభ )**

**(12వ సమావేశపు రెండవ సమావేశము : రెండవ రోజు)**

**మంగళవారం, జూన్ 11, 2013**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. సభా కార్యక్రమము
3. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు
4. సభా సమక్షంలో పెట్టబడిన పత్రం
5. 2013–14 సం|| నికి శాఖా సంబంధిత స్థాయీ సంఘాల నివేదికల సమర్పణ
6. ప్రభుత్వ బిల్లులు
   1. 2013, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు
   2. 2013, ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తి సాధకుల నమోదు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

7. సభా కార్యక్రమము

-------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## మంగళవారం, జూన్ 11, 2013

***

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

***

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

మిస్టర్ స్పీకర్‌ః ఈనాటి వాయిదా తీర్మానాలు.

(1) బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు, స్థానిక సహజ వనరుల వినియోగం మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించుట గురించి శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు మరియు ఇతర సభ్యులు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(2) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసనసభలో తీర్మానం చేయుట గురించి శ్రీ ఈటెల రాజేందర్ గారు, శ్రీ జి. మల్లేష్ గారు, శ్రీ ఎండల లక్ష్మీనారాయణ గారు, డా.ఎస్.వేణుగోపాలాచారి గారు, డా.నాగం జనార్ధన్‌రెడ్డి గారు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(3) స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ విధానం గురించి శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి గారు మరియు ఇతరులు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(4) విద్యుత్ చార్జీల పెంపుదల మరియు ఇంధన సర్దుబాటు గురించి శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు మరియు ఇతరులు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(5) అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు సహాయకులకు మెరుగైన సేవల గురించి శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

ఈనాటి వాయిదా తీర్మానాలన్నీ తిరస్కరించడమైనది. ఇప్పుడు ప్రశ్నోత్తరాలు చేపడదాం.

డా. నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూలు)ః (మైకు లేకుండా) తెలంగాణ ఏర్పాటు కోసం 1100 మంది విద్యార్థులు చనిపోయినా ఈ శాసనసభకు చలనం ఉండదా?

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః (మైకు లేకుండా) మాకు మాట్లాడేందుకు అవకాశమివ్వండి.

(అంతరాయం)

శ్రీ టి. హరీశ్ రావు (సిద్ధిపేట) : (మైకు లేకుండా) స్పీకర్ సార్, మా బాధ చెప్పుకోవడానికి మాకు అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి సహకరించండి. ప్రశ్నోత్తరాలు చేపడదాం. సభ సజావుగా జరిగితే తప్పనిసరిగా అనేక అంశాలపైన చర్చించుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి మీరు అవకాశాన్ని ఉపయోగించుకోండి. వాయిదా తీ ర్మానాలను తిరస్కరించిన తర్వాత మీరు అనేక రూపాలలో ఈ అంశాలను ప్రస్తావించవచ్చు.

(బిజెపి మరియు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ప్లకార్డులు చేబూని పోడియం దగ్గరకు వెళ్లి "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అంటూ నినాదాలు చేయసాగారు)

(టి.డి.పి సభ్యులు "బయ్యారం ఉక్కు గిరిజనుల హక్కు" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని పోడియం వద్దకు వెళ్లి నినాదాలు చేయసాగారు)

దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Please go back to your seats.

(టి.డి.పి సభ్యులు "బయ్యారం ఉక్కు కర్మాగారం స్థాపనే తెలుగుదేశం పార్టీ లక్ష్యం" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

(బిజెపి మరియు తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పోడియం దగ్గరకు వెళ్లి "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అంటూ నినాదాలు కొనసాగించారు)

(వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు "పంచాయతీ ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వారి స్థానాల వద్ద నిలబడ్డారు)

దయచేసి సహకరించండి. మీరు సహకరిస్తే చర్చించుకోవడానికి అవకాశం దొరుకుతుంది.

(డా.నాగం జనార్ధన్ రెడ్డి " తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై పార్లమెంటులో బిల్లు పెట్టాలి" అని కోరుతూ "రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలి " అని రాసి ఉన్న ప్లకార్డును పోడియం వద్ద ప్రదర్శించసాగారు )

(అంతరాయం)

గౌరవ సభ్యులందరూ దయచేసి మీ మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Please go back to your seats. మొట్టమొదటి రోజు ప్రశ్నోత్తరాల సమయాన్ని వృథా చేసుకుంటే ఎలా?

(అంతరాయం)

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 9.10 A.M)

ఉ.10.30

**(After the break, the House reassembled at 10.30 a.m.**
**with the Hon'ble Speaker in the Chair)**

** *

## సభా కార్యక్రమము

MR. SPEAKER: All the questions are postponed. Papers including the agenda are deemed to have been laid or deemed to have been placed on the Table of the House as the case may be.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A copy of the 2nd Annual Report of the Andhra Pradesh Rajiv Swagruha Corporation Limited for the year 2008-09, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

2. A copy of the Audit Report of the Hyderabad Urban Development Authority / Hyderabad Metropolitan Development Authority for the year 2002-03, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Dev.) Act, 1975 along with reasons for delay.

## సభా సమక్షంలో పెట్టబడిన పత్రం

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 10th June, 2013.

MR. SPEAKER: For the first time in the annals of the Andhra Pradesh Legislative Assembly, we have introduced a system of Departmentally Related Standing Committees in the Assembly on the lines of the Parliament of India. Nearly about 183 Members cutting across the various party affiliations in the House were participated in these twelve Standing Committees and contributed their earnest efforts with their long and vast experiences and thus they have done a very excellent job in holding several meetings with the officials of various Departments in the Government and submitting the Reports which consist of observations and recommendations, for which, I am extremely happy and thankful to all of them. Now I request the Chairpersons of the respective

Committees of the Departmentally Related Standing Committees to present their Reports before the House.

## 2013–14 సంగ నికి శాఖా సంబంధిత స్థాయీ సంఘాల నివేదికల సమర్పణ

### 1. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON WELFARE:

శ్రీ ఆత్రం సక్కు (అసిఫాబాద్): అధ్యక్షా, సంక్షేమ శాఖ స్థాయీ సంఘపు ఈ క్రింది నివేదికను సభ ముందు సమర్పించగోరుతున్నాను. XXI - సాంఘిక సంక్షేమం, XXII - గిరిజన సంక్షేమం, XXIII - వెనుకబడిన తరగతుల సంక్షేమం, XXIV - అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం - థ్యాంక్యు సార్.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎ.రేవంత్ రెడ్డి, ఎల్. రమణ, శ్రీమతి సుమన్ రాథోడ్, శ్రీమతి డి.అనసూయ గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరి "బయ్యారం ఉక్కు గిరిజనుల హక్కు" "బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు సర్వశ్రీ జి.అరవింద్ రెడ్డి, టి.హరీష్ రావు, యం.బిక్షపతి, ఇ.రవీందర్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు "జై తెలంగాణ, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టాలని, రాష్ట్ర శాసనసభలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన తీర్మానాన్ని చేయాలని" వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ చేతబూని గౌరవ సభాపతి పోడియం వద్దకు చేరి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి సహకరించండి. స్థాయీ సంఘాలకు సంబంధించిన నివేదికలను సభ ముందు ఉంచాక మీరు ప్రస్తావించే అంశాన్ని టేకప్ చేద్దామండి.

(అంతరాయం)

దయచేసి సహకరించండి.

(అంతరాయం)

All the reports of the Standing Committee are deemed to have been presented. దయచేసి సభ సజావుగా జరగడానికి సహకరించండి.

### 2. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON INFRASTRUCTURE DEVELOPMENT-I

SRI ERRABELLI DAYAKAR RAO (Palakurthi) CHAIRMAN: I beg to present Reports of the Departmentally Related Standing Committee on Infrastructure Development-I, on the following Demands:

| | | |
|---|---|---|
| VIII | : | Transport Administration |
| XI | : | Roads, Buildings and Ports" |

**3. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON INFRASTRUCTURE DEVELOPMENT-II**

SRI M.LINGA REDDY, MLA (Proddatur): I beg to lay Reports of the Departmentally Related Standing Committee on Infrastructure Development-II, on the following Demands:

| | | |
|---|---|---|
| XXXV | : | Energy |
| XXXVI | : | Industries & Commerce |
| XL | : | Public Enterprises" |

**4. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON HUMAN RESOURCES:**

DR. P. RAVI, MLA (Puthalapattu): I beg to lay Reports of the Departmentally Related Standing Committee on Human Resources, on the following Demands:

| | | |
|---|---|---|
| XII | : | School Education |
| XIII | : | Higher Education |
| XIV | : | Technical Education |
| XV | : | Sports & Youth Services |

**5. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON URBAN DEVELOPMENT:**

SRI M. VIJAYA PRASAD, (Visakhapatnam-West) CHAIRMAN: I beg to present Reports of the Departmentally Related Standing Committee on Urban Development, on the following Demands:

| | | |
|---|---|---|
| XVII | : | Municipal Administration & Urban Development |
| XVIII | : | Housing |

**6. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON RURAL DEVELOPMENT:**

Dr. A.SURESH, MLA (Yerragondapalem): I beg to lay Reports of the Departmentally Related Standing Committee on Rural Development, on the following Demands:

| | | |
|---|---|---|
| XXXI | : | Panchayat Raj |
| XXXII | : | Rural Development |

**7. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON REVENUE:**

SRI G.VENKATA SESHU (Kondapi) CHAIRMAN: I beg to present Reports of the Departmentally Related Standing Committee on Revenue, on the following Demands:

| | | |
|---|---|---|
| V | : | Revenue, Registration & Relief |
| VI | : | Excise Administration |
| VII | : | Commercial Taxes" |

**8. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON EMPLOYMENT GENERATION:**

SRI B.MASTHAN RAO, (Kavali) CHAIRMAN: I beg to present Reports of the Departmentally Related Standing Committee on Employment Generation, on the following Demands:

| | | |
|---|---|---|
| XX | : | Labour & Employment |
| XXXIX | : | Information Technology & Communications |
| XXXVII | : | Tourism, Art & Culture" |

**9. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON AGRICULTURE:**

SRI K.SUDHAKAR (Madakasira) CHAIRMAN: I beg to present Reports of the Departmentally Related Standing Committee on Agriculture, on the following Demands:

| | | |
|---|---|---|
| XXVII | : | Agriculture |
| XXVIII | : | Animal Husbandry & Fisheries |
| XXX | : | Co-operation |
| XXXVIII | : | Civil Supplies Administration" |

**10. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON HEALTH:**

SMT. VANGA GEETHA VISHWANADH (Pithapuram) CHAIRMAN: I beg to present Reports of the Departmentally Related Standing Committee on Health, on the following Demands:

| | | |
|---|---|---|
| XVI | : | Medical & Health |
| XXV | : | Women, Child & Disabled Welfare” |

**11. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON FOREST & ENVIRONMENT:**

SMT. D. PADMA JYOTHI, MLA (Thiruvur): I beg to lay Reports of the Departmentally Related Standing Committee on Forest & Environment, on the following Demands:

| | | |
|---|---|---|
| XXIX | : | Forest, Science, Technology & Environment |
| X | : | Home Administration” |

**12. DEPARTMENTALLY RELATED STANDING COMMITTEE ON IRRIGATION:**

SRI P.KISTA REDDY (Narayanakhed) CHAIRMAN: I beg to present Reports of the Departmentally Related Standing Committee on Irrigation, on the following Demands:

| | | |
|---|---|---|
| XXXIII | : | Major Irrigation |
| XXXIV | : | Minor Irrigation |

MR.SPEAKER: All the Reports are presented.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2013, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI M. MAHEEDHAR REDDY: Speaker, Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2013”

MR. SPEAKER: Motion moved. The question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2013”

(Pause)

Motion was adopted and the Bill was introduced.

## 2. 2013, ఆంధ్రప్రదేశ్ వైద్య వృత్తి సాధకుల నమోదు (సవరణ) బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

SRI ANAM RAMA NARAYANA REDDY: (Deputising the Minister for Medical Education) Speaker, Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2013"

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Medical Practitioners Registration (Amendment) Bill, 2013"

(Pause)

Motion was adopted and the Bill was introduced.

(అంతరాయం)

దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. సభను జరగనీయండి. మీరు ఇంకో రూపంలో మీరు లేవనెత్తే అంశాన్ని ప్రవేశపెట్టవచ్చండి. రూల్ 344 క్రింద మీరు నోటీస్ ఇవ్వండి. Yes, Minister for Legislative Affairs........

(అంతరాయం)

శ్రీ డి.శ్రీధర్‌బాబు (శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి): స్పీకర్ సార్, నిన్న జరిగిన బి.ఏ.సి. మీటింగ్‌లో కూడా అందరం కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏ సబ్జెక్ట్‌ను వారు చర్చ నిమిత్తం సభ ముందుకు తీసుకువచ్చినా తప్పకుండా చర్చ జరిపిస్తామని ప్రభుత్వం తరఫున ప్రతిపక్షాలకు నిన్నటి సమావేశంలో తెలియజేయడం జరిగింది. అదే విషయాన్ని మరొకసారి సభాముఖంగా గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులకు తెలియజేస్తున్నాను. చర్చకు సంబంధించిన సమయాన్ని మీరు ఇచ్చిన సత్వరమే చర్చ సజావుగా జరిగేందుకు ప్రభుత్వం సహకరిస్తుంది. వారు చెబుతున్నట్టుగా బయ్యారం నందు ఉక్కు కర్మాగారాన్ని స్థాపించాలనే దృక్పథం ప్రభుత్వానికి కూడా ఉంది. ఆ విషయమై చర్చకు గాను వారిని సహకరించమని కోరుతున్నాం. నిన్న బి.ఏ.సి. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు తెలంగాణ అంశాన్ని లేవనెత్తినప్పుడు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ప్రధానమైన అంశం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాబట్టి అక్కడ ఆ అంశంపై తేలిన తరువాతనే మాట్లాడదామనే విషయాన్ని చాలా స్పష్టంగా గౌరవ ముఖ్యమంత్రి గారు తెలియజేశారు. నేను గౌరవ సభ్యులనందరినీ కోరుతున్నదేమిటంటే, అందరు సహకరించి సభ సజావుగా జరిగేట్టుగా చూడవల్సిందిగా కోరుతున్నాను.

నిన్నటి సమావేశంలో గౌరవ ప్రతిపక్షనాయకులు  మాట్లాడుతూ సభ సజావుగా నడిపించే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని చెప్పడం జరిగింది. కాబట్టి మేం కూడా బాధ్యతగా చెబుతున్నాం. సభా కార్యక్రమాలకు అడ్డుతగలకుండా గౌరవ సభాపతి గారికి సహకరించమని ప్రతిపక్షాలకు సంబంధించిన గౌరవ సభ్యులనందరినీ కోరుతున్నాను.

MR.SPEAKER: Yes I am appealing all the Members, please go back to your seats....... దయచేసి సహకరించండి.

(అంతరాయం)

Please go back to your seats.... దయచేసి సహకరించండి. సభను సజావుగా జరుపుకుందాం. దయచేసి అందరూ సహకరించండి. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. అన్ని అంశాలను చర్చిద్దాం, మీకు  అవకాశం ఇస్తాను. బయ్యారం అంశం పైన మీరు ఇంకో రూపంలో రండి. తప్పకుండా మీకు అనుమతిస్తాను. ఆ అంశంపైన చర్చించుకోవచ్చు.  Please go back to your seats.  I am appealing to all the Members once again.........It is not proper, please go back to your seats............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి సహకరించండి. సభను సజావుగా జరుపుకుందాం. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Come in a different form. మీకు అవకాశం ఉంది. ఆ అవకాశాన్ని  మీరు ఉపయోగించుకోండి. Please go back to your seats.  I am appealing to the Members once again; please go back to your seats.

House is adjourned for Half-an-hour.

(Then the House adjourned at 10.40 A.M. to meet again after  half-an-hour)

మ.**12.10**

(మధ్యాహ్నం 12.16 ని.లకు సభ తిరిగి సమావేశ మైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

## సభా కార్యక్రమము

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు '' జై తెలంగాణా, జై జై తెలంగాణా '' అనే నినాదాలు చేస్తూ '' తెలంగాణా అమరవీరుల ఆశయం కొనసాగిద్దాం, అణచివేత, సాచివేత, దాటివేత '' '' ఇవేనా మీ మూడు రంగులపార్టీ విధానం, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి.'' '' తెలంగాణా అంశం క్లిష్టమైనది కాదు, కాంగ్రెస్ పార్టీయే అతి సంక్లిష్టమైనది,'' '' ఇస్తుంది తెస్తుంది మేమే అనే కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు తెలంగాణాపై నోరు విప్పాలి,'' '' తెలంగాణా ఏర్పాటుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం పెట్టాలి,'' అనే ప్లకార్డులు చేతపట్టుకొని పోడియం వద్దకు వచ్చారు.)

మిస్టర్ స్పీకర్ : అవునండి సభ సజావుగా జరిగితే మన సాంప్రదాయాలను మనం పాటించినట్లయితే ఖచ్చితంగా మనకు మాట్లాడడానికి, చర్చించటానికి అవకాశం ఉంది. అనేక అంశాలపై మాట్లాడవచ్చు. సభ సాగనివ్వండి, సమయం వచ్చినప్పుడు అవకాశం ఇస్తాం. దయచేసి కూర్చోండి.

శ్రీ కె.తారక రామారావు (సిరిసిల్ల): తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు గవర్నమెంట్‌ను సహకరించమని చెప్పండి సార్ కూర్చుంటాం.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు వెల్ఫేర్ పైన అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వెల్ఫేర్ పద్దులపైన చర్చించుకోవచ్చు. మీరు చక్కగా మాట్లాడ వచ్చు. దయచేసి కూర్చోండి.

శ్రీ కె.తారక రామారావు : ఎంత సేపూ మమ్మల్ని సహకరించమంటారు, తెలంగాణా ఏర్పాటుకు ప్రభుత్వాన్ని కూడా సహకరించమని చెప్పండి.

(టి.ఆర్.ఎస్. సభ్యులు '' జై తెలంగాణా, శాసన సభలో తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు తీర్మానం ప్రవేశ పెట్టాలి,'' '' యూపిఏ ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి,'' '' శాసన సభలో తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలి, తెలంగాణా మంత్రులు స్పందించాలి'' అంటూ పోడియం వద్ద నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చొండి.

('' ఖమ్మం, వరంగల్ జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పూనుకోవాలి. బయ్యారం ఉక్కు గిరిజనుల హక్కు. గిరిజన యువకులకు ఉపాధి కల్పించాలి, బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలి'' అనే ప్లకార్డులు చేతపట్టుకొని నినాదాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు తొలిరోజు, రాష్ట్ర సంక్షేమంపై మరియు అనేక సమస్యలపై చర్చించాలి. దయచేసి మీరు కూర్చోండి.

(డా. నాగం జనార్ధన రెడ్డి '' తెలంగాణా ఏర్పాటుకై పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని'' '' రాష్ట్ర శాసన సభలో తీర్మానం పెట్టాలన్న'' కమలం గుర్తులు కలిగిన ప్లకార్డును చేతపట్టుకొని నిలుచున్నారు.)

మ.12.20

('ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే, అనే కాంగ్రెస్ ఎంఎల్ఏలు తెలంగాణపై నోరు విప్పాలి', 'విద్యార్థులు బలిదానాలు చేస్తున్నారు, ప్రభుత్వమా....... నీకు చలనం లేదా?', 'అణచివేత, సాచివేత, దాటవేత ఇవేనా మీ మూడు రంగుల విధానం' అని వ్రాసివున్న ప్లకార్డులను టీఆర్‌యస్ సభ్యులు పోడియం వద్ద ప్రదర్శించారు)

(తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పార్లమెంటులో బిల్లు వెంటనే పెట్టాలి అని వ్రాసివున్న కమలం గుర్తు కలిగిన ప్లకార్డును తన స్థానంలో నిలబడి అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శిస్తూ, '' రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేయాలి'' అని సభ్యులు డా. నాగం జనార్ధన రెడ్డి నినాదాలు చేశారు.)

(తెలంగాణ మంత్రులు, ఎంఎల్ఏలు '' తెలంగాణాపై స్పందించాలి, తెలంగాణాపై వెంటనే సభలో తీర్మానం ప్రవేశపెట్టాలని'' టీఆర్‌యస్ సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేశారు)

(టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ '' తెలంగాణాపై వెంటనే సభలో తీర్మానం ప్రవేశపెట్టాలని'' నినాదాలు చేయసాగారు)

('బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనే తెలుగుదేశం పార్టీ లక్ష్యం', 'బయ్యారం ఉక్కు గిరిజనుల హక్కు' అని వ్రాసివున్న ప్లకార్డులను తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రదర్శించారు)

('' బయ్యారం ఉక్కు గిరిజనుల హక్కు, బయ్యారంపై విడుదల చేసిన మోసపూరిత జీవోలను వెంటనే రద్దు చేయాలి '' అని తెలుగుదేశం పార్టీ సభ్యురాలు శ్రీమతి సీతక్క మరియు ఇతర సభ్యులు నినాదాలు చేయసాగారు)

(టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ నినాదాలు కొనసాగించారు)

దయచేసి మీరు అందరు సహకరించండి, పద్దులపైన మనం మొదటి రోజుచర్చ ప్రారంభించబోతున్నాం, సంక్షేమానికి సంబంధించి ప్రధానమైన పద్దులు ఉన్నాయి. దయచేసి ఆ పద్దులపై చర్చ చేద్దాం.

(" బయ్యారం ఉక్కు గిరిజనుల హక్కు, బయ్యారంపై విడుదల చేసిన మోసపూరిత జీవోలను వెంటనే రద్దు చేయాలి " అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

(టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ నినాదాలు కొనసాగించారు)

Today is the first day, let us discuss on demands for grants. Please go back to your seats.

(టీఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణా' అంటూ నినాదాలు కొనసాగించారు)

MR. SPEAKER : Please co-operate, go back to your seats.

శ్రీ షేక్ మస్తాన్ వలి (గుంటూరు-ఈస్ట్): అధ్యక్షా, నేటి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాలు, పేదలకు మంచి జరగాలని, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే ఉద్దేశ్యంతో గిరిజన, బలహీన వర్గాల, మహిళా, శిశు, వికలాంగుల, ముస్లిం మరియు ఇతర మైనారిటీల, సంక్షేమ కార్యక్రమాలకు, గృహ నిర్మాణ కార్యక్రమాలకు మంచి రూప కల్పన చేసి, అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. బడ్జెట్‌కు సంబంధించి శాసన సభలో చర్చకు అవకాశం ఉండటం లేదనే ఉద్దేశ్యంతో మీరు గౌరవ సభాపతి స్థానంలో ఉండి, 12 స్థాయి సంఘాలను ఏర్పాటు చేసి దాదాపు 32 మంది ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలను ఒక్కొక్క కమిటీలో నియమించి బడ్జెట్‌పై చర్చ జరిపి, సమాజానికి మేలు చేకూరే విధంగా మీరు తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నది. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే ప్రజలను ఇబ్బందులను గురి చేశారు. భారత దేశంలో ఏ రాష్ట్రం తీసుకోనటువంటి ఒక నిర్ణయం తీసుకొని ఎస్సీ, ఎస్టీలకోసం ఈ శాసన సభలో ప్రత్యేక చట్టం చేసిన చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదే.

మ.12.30

రాష్ట్ర శాసన సభలో ఎస్‌సీ, ఎస్‌టీ సబ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తమరి ద్వారా గౌరవ సభ్యులు తెలియచేస్తున్నాను. సదరు వర్గాల వారికి సమాజంలో మంచి రూపకల్పన కావాలని, సమాజంలోని స్థితిగతులను మెరుగుపరచాలని, అనేక రంగాల్లో మార్పులు తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీల సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please go back to your seats. పద్దులపై చర్చించుకోవడానికి సభ్యులు సహకరించండి. సభా సాంప్రదాయాలను గౌరవ సభ్యులు పాటించాలి. పద్దులపై చర్చించుకోవడానికి ఈ రోజు మొదటి రోజు.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీల సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: The House is adjourned to meet tomorrow morning at 9.00 am.

(The House then adjourned at 12.32 pm to meet again tomorrow i.e., on 12-06-2013 at 9.00 am)